మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 7.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 272 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 6-24. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 1-20 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ పగలు 1-03 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-40 నుంచి సాయంత్రం 6-06 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-28 నుంచి ఉదయం 11-15 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: ఉదయం 7-07 నుంచి ఉదయం 8-36 వరకు, పునర్ అమృతకాలం రాత్రి 1-18 నుంచి రాత్రి 2-44 వరకు.

# కరువుంది.. నీళ్లు అడగొద్దు!



రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులకు నిదర్శనం ఈ చిత్రం. ఈ సమయంలో పొట్టకొచ్చి నిగనిగలాడాల్సిన వరిపైర్లు సాగునీరు లేక పశువులకు మేతగా మారుతున్నాయి. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, దొడగుంటపల్లిలో మేకలకు మేతగా మారిన వరిపొలం

నీళ్ల కోసం రైతులు డిమాండ్ చేస్తున్నరు

రిజర్వాయర్లు అన్నీ అడుగంటుతున్నయ్

అన్నిప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉన్నది

కష్టం వస్తే మాత్రం అండగా ఉంటాం

**రైతునేస్తం ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్**

*రాష్ట్రంలో కరువు ఉన్నది. రిజర్వాయర్లన్నీ అడుగంటుతున్నాయి. నీళ్ల కోసం కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితిని అర్థం చేసుకొని సాగునీళ్లు అడగొద్దు. అందరం కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం.*

*- సీఎం రేవంత్‌రెడ్డి*

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా కరువు ఉన్నదని, సాగునీరు అడగొద్దని సీఎం రేవంత్‌రెడ్డి రైతులను కోరారు. ఎండాకాలంలో తాగు నీటి సమస్యలు రాకుండా చూడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. బుధవారం ఆయన 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సరైన వర్షపాతం లేకపోవడంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని వెల్లడించారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతులు, నాయకులు › 2వ పేజీలో

**బోళ్లు కడగొద్దు.. స్నానం చేయొద్దు**

బెంగళూరులో నీటి వినియోగంపై కాంగ్రెస్ సర్కార్ సూచన › 7



ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రభుత్వ మోసాన్ని నిరసిస్తూ దేవరకొండ బస్టాండ్ ఆవరణలో బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న రైతు సింగం పర్వతాలు

# శాతగానోడివి ఎందుకొచ్చినవ్!

- మోసం చేసి ఓట్లేయించుకున్నడు
- ఇప్పుడు రైతు గొంతుమీద కత్తిపెడ్తరా?
- ఒడ్డున ఉన్నప్పుడు మీ పుణ్యమన్నడు
- ఒడ్డెక్కినంక నేనే పటేల్‌నంటున్నడు
- కాంగ్రెసోళ్లు వచ్చినంక అన్నీ మోసాలే
- రైతుబంధు ఇస్తానని ఎందుకియ్యలే?
- ఇస్తామన్న తులం బంగారం ఏమాయె!
- నువ్వు చెయ్యకుండా కేసీఆర్‌ని అంటవా?
- బీఆర్‌ఎస్ ధర్నాలో నిప్పులు చెరిగిన రైతు
- ఆసక్తిగా విన్న ప్రజలు.. దద్దరిల్లిన ధర్నా


***చెప్పినవి ఇయ్యకుంట కేసీఆర్ మోసం చేసిండు, బ్రిడ్జి కూలిపోయింది, భూములు ఆక్రమించుకుంటుండ్రు అని పుకార్లు చేస్తుండ్రు. ఇయ్యాల మోసాలు ఎందుకువయా? నీ చేతగాని దానికి ఎవరు రమ్మన్నరు?***

నల్లగొండ ప్రతినిధి, మార్చి 6 (నమస్తే తెలంగాణ): 'ఒడ్డున ఉన్నంతసేపు అయ్యా నీ పుణ్యమన్నడు.. ఒడ్కెక్కినంక నేనే పటేల్ అంటున్నడు' అంటూ పరోక్షంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఓ రైతు నిప్పులు చెరిగాడు. రేవంత్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టిన ఆ రైతు వీడియో సామాజిక మాధ్యమాల్లో తెగ తిరుగుతున్నది. నల్లగొండ జిల్లా దేవరకొండలో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రభుత్వ మోసాన్ని నిరసిస్తూ బుధవారం ధర్నా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో ధర్నా జరుగుతున్న సమయంలో గుర్రంపోడు మండలం మైలాపురం గ్రామానికి చెందిన రైతు సింగం పర్వతాలు బస్సెక్కేందుకు వచ్చారు. ధర్నాను చూసి అక్కడికి వచ్చి 'ఈ కాంగ్రెసోళ్లు వచ్చాక అన్నీ మోసాలే.. ఓట్లప్పుడు ఓ తీరుగా, అయ్యాక ఇంకో తీరుగా ఉన్నరు' అంటూ తన ఆవేదన వ్యక్త పరిచారు. బీఆర్‌ఎస్ నేతలు వెంటనే ఆయన చేతికి మైక్ ఇచ్చి మాట్లాడాల్సిందిగా కోరారు. మైక్ అందుకున్న పర్వతాలు తన మనసులో గూడుకట్టుకున్న ఆవేదనను వెళ్లగక్కారు. ''రుణమాఫీ చేస్తమని ఓట్లేయించుకున్నరు.. చెయ్యలే. రైతు బంధు ఇస్తా అని ఇయ్యలే. ఎందుకిస్తలేరో చెప్పాలె. కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తనన్నడు.. ఇయ్యలే. ఎందుకిస్తలేడు? చెప్పినవి ఇయ్యకుంట కేసీఆర్ మోసం చేసిండు, బ్రిడ్జి కూలిపోయింది, భూములు ఆక్రమించుకుంటుండ్రు అని పుకార్లు చేస్తుండ్రు. నిజమా? కాదా? ఇట్లా మోసాలు చేసి ఓట్లేయించుకుని మా పేద రైతుల గొంతుమీద కత్తిపెట్టి కోయడం ఎందుకిప్పుడు. ఇయ్యాల మోసాలు ఎందుకువయా? నీ చేతగాని దానికి ఎవరు రమ్మన్నరు? చెప్పాలె'' అని రేవంత్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఓ సగటు రైతు తన ఆవేదనను వెల్లడిస్తుంటే ప్రజలు ఆసక్తిగా విన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాడంటూ ప్రశంసలు కురిపించారు.

# లోన లొంగిపోయి పైకి గాయి గాయి!

నిన్న ప్రధాని మోదీ ముందు దండాలు

నేడు పాలమూరులో దబాయింపులు



**బంధం బట్టబయలు కావడంతో వివరణ ఇచ్చుకొనేందుకు రేవంత్ ఆపసోపాలు**

**ప్రధానిని కలిస్తే తప్పేమిటని పిల్లిమొగ్గలు**

**సహకరించకుంటే చాకిరేవు పెడ్తానని కేంద్ర ప్రభుత్వంపై సుతిమెత్తగా విమర్శ**

**ఐదేండ్లు పాలించుకోండని కేసీఆర్ అన్నాక.. ఇక ప్రభుత్వాన్ని కూల్చేదెవరు?**

**అయినా ప్రభుత్వాన్ని కూల్చుతారంటా.. అంటూ సానుభూతి కోసం తంటాలు**

**మానవబాంబులం అవుతామంటూ పాలమూరు సభలో సీఎం రేవంత్ ఫ్రస్ట్రేషన్**

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): భవిష్యత్తులోనూ మోదీ ఆశీస్సులు కావాలని బహిరంగంగా అడిగి.. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి రాదని పరోక్షంగా అంగీకరించి.. రెండురోజులపాటు మోదీ చేతిలో చెయ్యేసి.. తప్పుపట్టిన గుజరాత్ మాడల్‌ను తానే నోరారా పొగిడి.. ఆయనతో కదం కదం కలిపి, చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు పోజులిచ్చిన కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి అకస్మాత్తుగా గొంతు మార్చారు. పాలమూరు సభలో తెచ్చిపెట్టుకున్న స్వరంతో ఆవేశంతో బీజేపీపై దాడి చేశారు. గంటల్లోనే ఆయనలో ఇంత › 5వ పేజీలో

## తెలంగాణ సోయి లేనోడు సీఎం

ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే రాష్ట్ర ప్రజలు ఊరుకోరు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం › 3





**ఎన్నికలయ్యాక రాష్ట్రంలో**

# డబుల్ ఇంజిన్ సర్కారు

తెలంగాణ ఏక్‌నాథ్‌షిండే ఎవరో త్వరలో తెలుస్తుంది

బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారిపోతాయని, అప్పుడు తెలంగాణ ఏక్‌నాథ్‌షిండే ఎవరో తెలుస్తుందని చెప్పారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ నెల 12న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రానికి వస్తున్నారని, ముఖ్యనేతలతో సమావేశం అవుతారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్న ప్రచారం, మోదీని రేవంత్ పెద్దన్న అని సంబోధించడం, రాష్ట్రంపై కేంద్రం అపారమైన ప్రేమ కురిపిస్తుండటం.. వంటి పరిణామాల నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకొన్నాయి.

## అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్


**ఆగస్టు 7, 8న గ్రూప్-2, నవంబర్ 17, 18న గ్రూప్-3 పరీక్షలు**

**తేదీలను ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ**

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల భర్తీకి రాత పరీక్షల తేదీలు ఖరారయ్యాయి. ఆగస్టులో గ్రూప్-2, అక్టోబర్‌లో గ్రూప్-1, నవంబర్‌లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల క్యాలెండర్‌ను బుధవారం టీఎస్‌పీఎస్సీ అధికారులు విడుదల చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో నిరుద్యోగులను ప్రసన్నం చేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తున్నది. దీంతో ఆగమేఘాల మీద పరీక్షల తేదీలను ఖరారు చేసినట్టు సమాచారం. 563 ఉద్యోగాల భర్తీకి ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించి జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు.

**గ్రూపులవారీగా పరీక్షల తేదీలు**

| సర్వీసు | పోస్టులు | పరీక్షల తేదీలు |
|---|---|---|
| గ్రూప్-2 | 783 | ఆగస్టు 7, 8 |
| గ్రూప్-1 ప్రిలిమ్స్ | 563 | జూన్ 9 |
| మెయిన్ | | అక్టోబర్ 21 |
| గ్రూప్-3 | 1388 | నవంబర్ 17, 18 |



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో

## హైదరాబాదీ మృతి

**ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుడు** › 7

**హెల్పర్ ఉద్యోగం పేరుతో బలవంతంగా రష్యా సైన్యంలోకి**

## పెళ్లింట్లో విషాదం

**రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు సహా ఐదుగురు దుర్మరణం**

**మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు** › 12







ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, నాయకుడు గజ్జెల నగేశ్ తదితరులు

## ఎల్‌ఆర్‌ఎస్‌పై జనాగ్రహం

**ప్రభుత్వంపై నిరసనల వెల్లువ.. ధర్నాలు, రాస్తారోకోలు, ప్లకార్డుల ప్రదర్శన**

**ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ర్యాలీలు.. ఫ్రీగా అమలు చేయాలని డిమాండ్**

**బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దద్దరిల్లిన పట్టణాలు, నగరాలు** › 3



## రాహుల్‌కు రేవంత్ మోసం!

కాంగ్రెస్ గెలవదని ఆయనే చెప్పేశారు

మోదీ ఆశీస్సుల కోసం సీఎం తాపత్రయం

వైట్‌పేపర్ అంటూ బీజేపీకి లవ్ లెటర్స్

మీడియాతో ఇష్టాగోష్ఠిలో హరీశ్‌రావు › 2

# బీఆర్‌ఎస్ టికెట్ నాకే!

## లోక్‌సభ టికెట్ కోసం పెరుగుతున్న ఒత్తిడి

ఇప్పటికే ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

మరో 12 స్థానాల కోసం ఆశావహుల క్యూ

కాంగ్రెస్, బీజేపీపై ప్రజల్లో అసహనం వల్లే

అభ్యర్థుల ఎంపికపై పార్టీ నేతలతో కేసీఆర్ ఆరా

తెలంగాణ గళాన్ని వినిపించేవారి కోసం గాలింపు




హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్‌లో పార్లమెంట్ ఎన్నికల వేడి పతాకస్థాయికి చేరుతున్నది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకుగానూ బీఆర్‌ఎస్ పార్టీ ఇప్పటికే 5 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. పార్టీలోని అన్ని స్థాయిల ఏకాభిప్రాయంతో ఖమ్మం నుంచి బీఆర్‌ఎస్ లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వరరావు, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మహబూబాబాద్ నుంచి ఎంపీ మాలోత్ కవిత, మహబూబ్‌నగర్ నుంచి ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపల్లి నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభ్యర్థులుగా కేసీఆర్ ప్రకటించారు. ఇక మిగిలిన 12 స్థానాల్లో పోటీచేసేందుకు ఆశావహులు పోటీపడుతున్నట్టు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎవరుంటే బాగుంటుంది? అన్న అంశంపై ఇప్పటికే రెండు, మూడు దశల్లో పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి సహా పార్టీ పార్లమెంటరీ నేత కే కేశవరావు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అన్ని స్థాయిల పార్టీ ప్రతినిధులతో ఆరా తీశారు. ఆశావహుల జాబితా, వారి గతానుభవాలు, ప్రత్యర్థి పార్టీల ఎత్తులను చిత్తుచేయగల సమర్థత, ఢిల్లీలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించే నాయకత్వం కోసం బీఆర్‌ఎస్ మునుపెన్నడూ లేనివిధంగా లోతుగా పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నట్టు › 2వ పేజీలో

## సొంత జాగా, రేషన్‌కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు

తొలి విడతలో 4.5 లక్షల మందికి ఇండ్లు

నియోజకవర్గానికి 3,500 మంది ఎంపిక

11న భద్రాచలంలో శ్రీకారం: పొంగులేటి



హైదరాబాద్, మార్చి 6(నమస్తే తెలంగాణ): సొంత జాగా, ఆహారభద్రత కార్డు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఆర్థికసాయం మంజూరు చేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారు. తొలి విడతలో ఒక్కొక్క నియోజకవర్గంలో 3,500 చొప్పున మొత్తం రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మందికి ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ నెల 11న భద్రాచలంలో రాములోరి సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుడతారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై బుధవారం ఆయన › 2వ పేజీలో

**నిపుణుల కమిటీ సిఫారసుల ఆధారంగా**

## మేడిగడ్డ పునరుద్ధరణ

**కుంగుబాటుకు కారణాలేమిటో తెలపండి**

**'కాళేశ్వరం'పై ప్రాథమిక నివేదిక ఇవ్వండి**

**నిపుణుల కమిటీకి మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి** › 5